క్లుప్తంగా

దత్తారంలో ఉచిత వైద్య శిబిరం



లింగాల: మండలంలోని దత్తారంలో అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అనిల్‌కుమార్ 75 మందిని పరీక్షించి మందులను పంపిణీ చేశారు. వీరిలో 45 మందికి రక్త నమూనాలను సేకరించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు మల్లేష్, సుజాత, హెచ్‌ఏ రాంచందర్, ఏఎన్‌ఎంలు సుజాత, కమల, ఆశ కార్యకర్తలు చంద్రకళ, ఉమాలక్ష్మి పాల్గొన్నారు.

పట్టణ అధ్యక్షుడిగా రాఘవేందర్



కల్వకుర్తిరూరల్: వాసవీక్లబ్ పట్టణ అధ్యక్షుడిగా బాదం రాఘవేందర్ శుక్రవారం ఎన్నికయ్యారు. పట్టణంలోని వాసవీ క్లబ్ భవనంలో సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అడిషనల్ ట్రెజరర్ హరికృష్ణ, వాసవీ క్లబ్ డిస్ట్రిక్ ప్రోగ్రాం ఆఫీసర్ కల్మిచర్ల రమేష్, శివ, జగదీశ్వర్, ఇరువెంటి రమేష్, శంకర్ చిదిరె శ్రీనివాస్, ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమల సమస్యలపై మంత్రికి వినతి



అచ్చంపేట రూరల్: సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేక కృషి చేస్తున్నారని టీపీసీసీ ఎస్‌ఆర్‌ఐ అడ్వయిజరీ కమిటీ మెంబర్ బొజ్జ అమరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. నల్లమల ప్రాంతంలో నెలకొన్న సమస్యలను వివరించారు. రాష్ట్రాభివృద్ధికి కోసం రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు తీసుకురావడం ఎంతో సంతషకరమని పేర్కొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం



అచ్చంపేట రూరల్: పర్యావరణాన్ని కాపాడుకుందామని ఐఎఫ్‌ఎస్ సుశాంత్ కోరారు. శుక్రవారం మంలడంలోని బొమ్మనపల్లి అటవీశాఖ భూమిలో రోటరీ క్లబ్ సౌజన్యంతో నేచర్ ఫ్రెండ్స్ సొసైటీ వారు మొక్కలు నాటారు. సుమారు ఐదు ఎకరాల్లో 3 వేల వరకు పండ్లు, ఇతర మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ రాంప్రాద్, బాలకోటిరెడ్డి, సభ్యులు, అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి



చారకొండ: వివిధ రంగాల్లో పని చేస్తున్న చిరు ఉద్యోగులకు, కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి వారికి కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి.అంజనేయులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ, ఆశాలు, వీబీకే, మిషన్ భగీరథ ఉద్యోగులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన హాజరై హాట్లాడారు. కనీస వేతనం, ఈఎస్‌ఐ, పీఎఫ్, బీమా తదితర సౌకర్యాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో వంగూరు మండల కార్యదర్శి శివరాములు, చారకొండ మండల కార్యదర్శి బాలస్వామి, సీఐటీయూ నాయకులు హైమద్, యాదయ్య, మధు, రాములు, లక్ష్మమ్మ, శేఖర్, జీపీ కార్మికులు తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో వ్రతాలు



లింగాలలో ..



కల్వకుర్తి మండలం వేంకటేశ్వర స్వామి ఆలయంలో వ్రతాలు ఆచరిస్తున్న మహిళలు

నాగర్‌కర్నూల్‌రూరల్: శ్రావణమాసం శుక్రవారం స్థానిక సత్యసాయి మందిరంలో శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛరణల మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పూలతో అలంకరించి వ్రతాలు ఆచరించారు. మొత్తం 500 మంది భక్తులు హాజరయ్యారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, సువర్ణ, సాయి గీత, శారద, సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్టు కన్వీనర్ ఈశ్వరయ్య, మన్నెపురెడ్డి, రాఘవేందర్, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని శిర్సవాడ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ ఆవరణలో పూజారి కపిలవాయి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో మహిళలు పాల్గొని వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. వరలక్ష్మి వ్రతం విశిష్టతను వివరించారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పూజారి శ్రీకాంత్ శర్మ, మహిళలు పాల్గొన్నారు.

లింగాల: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఇళ్లను మామిడి తోరణాలు, పూలతో అలంకరించారు. అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు చేశారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.

మన్ననూర్: స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం ప్రాంగణంలో రుక్మిణి మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో వరలక్ష్మి అమ్మవారి వ్రతాలు ఆచరించారు. ఈ సందర్భంగా వేద పండితులు నర్సింహచారి సమక్షంలో మహిళా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో పాడి పంటలు, వ్యాపారాలు విరసిల్లాలని గ్రామస్తులంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. కార్యక్రమంలో మహిళా భక్తులు సంబు శోభ, సరస్వతి, ప్రభావతమ్మ, జయమ్మ, అనిత, మంజుల, అలివేల, పార్వతమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వాసవీకన్యకా పరమేశ్వరి దేవాలయం, వేంకటేశ్వరస్వామి దేవాలయం, సత్యసాయి మందిరంలో వరలక్ష్మి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గృహాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, వ్రతాలు ఆచరించారు. ఆలయ చైర్మన్ జూలూరి రమేశ్‌బాబు, భక్తులు ఉన్నారు.

ఉప్పునుంతల: కేదారేశ్వరాయలంలో మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఆచరించారు. కంకణాలు కట్టుకొని ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి, భ్రమరాంబ దేవాలయాలు మహిళలతో కిటకిటలాడాయి.



తాడూరు మండలం శిర్సవాడలో..



ఉప్పునుంతల కేదారేశ్వర ఆలయంలో



అచ్చంపేటలో పూజలు చేస్తున్న దంపతులు

అటెన్షన్ ప్లీజ్

పిచ్చిమొక్కలతో మురుగు కాల్వ



కాల్వ చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు

మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుకు అనుసరించుకొని ఉన్న మురుగుకాల్వ అధ్వానంగా ఉంది. చెత్త చెదారంతో మురుగు ముందుకు వెళ్లడం లేదు. అటువైపుగా వెళ్తున్న వాహనదారులు కంపువాసనతో అవస్థలు పడుతున్నారు. మురుగుకాల్వ నిర్మాణం కొంత మేర చేసి అసంపూర్తిగా వదిలేశారు. కాల్వకు ఇరుపక్కల పిచ్చి మొక్కలు పెరగటంతో కాల్వ మూసుకుపోయింది. అధికారులు పరిశీలించి పిచ్చి మొక్కలను తొలగించి దుర్గంధవాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్‌ను చల్లాలని వాహనదారులు కోరుతున్నారు. – తాడూరు

సంప్రదించవలసిన అధికారి: పవన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సెల్: 8074774325

ఘనంగా తీజ్ ఉత్సవాలు



ఎమ్మెల్యే వంశీకృష్ణను సన్మానిస్తున్న తండావాసులు

మన్ననూర్: స్థానిక ఉమామహేశ్వర కాలనీలో (తండా) సాంప్రదాయ తీజ్ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లకు ఒకసారి తీజ్ ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీ. ఇందులో భాగంగా 9 రోజుల పాటు బుట్టలలో ఉంచి మొలకెత్తించిన గోధుమ మొలకల బుట్టను మహిళలు, యువతులు తలలపై పెట్టుని ఊరేగింపుగా అమ్మవారి గుడి వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలతో అలరించారు. అంతకు ముందు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అమ్మవారి ఆలయం వద్ద ఉంచిన గోధుమ మొలకల బుట్టలలో భక్తి శ్రద్ధలతో నీళ్లు పోసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తండావాసులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

పనిచేసేవారికే పదవులు

రానున్న రోజుల్లో పార్టీ కోసం అహర్నిశలు పని చేసిన వారికే పదవులు దక్కుతాయని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మన్ననూర్‌లోని అటవీశాఖ ఈసీ సెంటర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల శిక్షణా శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ కోసం పనిచేస్తున్న వారిని అధిష్టానం గుర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు ఛత్రు నాయక్, రహీం, రేణయ్య, రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, సత్యానారాయణ, అంబనారాయణ, రాజారాం, హన్మంత్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత



ఆలయ ఆవరణను పరిశీలిస్తున్న కృష్ణజ్యోతి స్వరూపానందస్వామి

నాగర్‌కర్నూల్(తాడూరు): ఆధ్యాత్మికతతో ప్రశాంతత కలుగుతుందని కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని మేడిపూర్ రామలింగేశ్వరి స్వామి, ఆంజనేయస్వామి ఆలయాలను స్వామీజీ సందర్శించారు. ఆలయాల చరిత్ర, దుందుబి నది తీరాన ఉన్న ఆలయాలకు సంబంధించిన వివరాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ధర్మ రక్షణకు అందరు పాటు పడాలని సూచించారు. ఈశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర నాయకులు జెట్టి ధర్మరాజు, శ్రీమన్నారాయణ, ముత్యాలాచారి, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు

తెలకపల్లి: మండలంలోని కార్వంగ అనుబంధ గ్రామం నందిపేట రోడ్డు అసంపూర్తిగా ఉందని దీనిని వెంటనే పూర్తి చేయాలని రోడ్డు సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులు జమిస్తాపూర్ రోడ్డుపై రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలన్నారు. అనంతరం సంబంధిత అధికారి ఏఈ గ్రామాన్ని సందర్శించి త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు గోపస్ లక్ష్మన్, విజయ్‌గౌడ్, మాజీ సర్పంచ్ పరశురాములు, నందిపేట భాస్కర్, లక్ష్మమ్మ, బీఎస్పీ నాయకులు నాగరాజు, చెన్నయ్య, రంగయ్య, వెంకటయ్య, బాలస్వామి, బాలమ్మ, శాంతమ్మ, వెంకటమ్మ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానికి ఘన నివాళి



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. వాజ్‌పేయ్ చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు బోడ నర్సింహ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1980లో పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి దేశ ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. దుర్గా ప్రసాద్, కృష్ణగౌడ్, రాఘవేందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, శివ, వెంకటేష్, లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రేపు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

వెల్దండ: మండలంలోని కుప్పగండ్ల, కంటోనిపల్లి గ్రామాల్లో ఈనెల 18న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అల్లాజీగౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మహనీయుల చరిత్ర అందించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మాజీ బీసీ కమిషన్ మెంబర్ ఆచారి హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, రవిగౌడు, నాగరాజుగౌడ్, మదన్‌గౌడ్, నాగరాజు, ఎంఎస్‌గౌడు, జంగయ్యగౌడు, మల్లేష్‌గౌడు తదితరులు ఉన్నారు.

కొవ్వొత్తులతో ర్యాలీ



కల్వకుర్తి రూరల్: కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని పట్టణంలోని వైద్యులు శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఐఎంఏ పిలుపు మేరకు శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు ఓపీ సేవలను రద్దు చేస్తున్నామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో పట్టణంలోని పలు ఆస్పత్రుల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



ఉప్పునుంతలలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

సాక్షి, నెట్‌వర్క్: ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలను కించపరిచేవిధంగా మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఉప్పునుంతల మండలంలోని పోచమ్మ చౌరస్తా, లింగా మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఎదుట, వెల్దండలో హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారిపై, కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఉప్పునుంతల, లింగాల, వెల్దండ మండలాల అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, నాగేశ్వర్‌రావు, మోతీలాల్‌నాయక్, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

ఉప్పునుంతల: స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఎం నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ దేశ్యానాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 21న బుధవారం అచ్చంపేట పట్టణంలోని టీఎన్‌జీవో భవనంలో నిర్వహించే సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు, నాయకులు వెంకటయ్య, శ్రీరాములు, రాములు, చిన్నరవి, సైదులు పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకోండి

నాగర్‌కర్నూల్(తాడూరు): మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని పాఠశాలలో ప్రముఖ కవి గుర్రంజాషువా జయంతి సందర్భంగా నిర్వహించే పద్యాల పోటీలకు విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీ వరకు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 95331 97742ను సంప్రదించాలని తెలిపారు.

డివిజన్ భాషా పండితుల కమిటీ ఎన్నిక

కల్వకుర్తి రూరల్: డివిజన్ పరిధిలోని భాషా పండితుల నూతన కమిటీని ఆర్‌యూపీపీటీఎస్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి రహీం, కోశాధికారిగా శీనయ్యలు ఎన్నికయ్యారు. పలు మండలాల్లో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. కల్వకుర్తి మండల అధ్యక్షుడిగా మన్సూర్, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, వెల్దండ మండల అధ్యక్షుడిగా లలిత, ప్రధాన కార్యదర్శిగా చెన్నకేశవులు, వంగూర్ మండల అధ్యక్షుడిగా లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మయ్యలు, ఊర్కొండ మండల అధ్యక్షుడిగా అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా జగ్యానాయక్‌లు, చారకొండ మండల అధ్యక్షుడిగా అల్లాజీ, ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రక్షిత తాగునీటిని అందిస్తాం



నీటి ట్యాంకు పరిసరాలు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య

కొల్లాపూర్: మున్సిపాలిటీలోని ప్రజలకు రక్షిత తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యనాగరాజు వెల్లడించారు. శుక్రవారం ఆమె పట్టణంలో మున్సిపాలిటీకి తాగు నీటిని సరఫరా చేసే నీటి ట్యాంకులను పరిశీలించారు. మిషన్ భగీరథ పంప్‌హౌజ్ నుంచి సింగోటం లక్ష్మీదేవమ్మ గుట్టపై గల ట్యాంకుకు రోజువారీగా సరఫరా అవుతున్న నీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నీళ్ల ట్యాంకు పరిసరాలను, ట్యాంకు లోపల భాగాన్ని పరిశీలించారు. కృష్ణానదికి వరద వస్తున్న నేపథ్యంలో నీళ్లట్యాంకుల్లోకి ఒండ్రు చేరే అవకాశం ఉందని, ట్యాంకును క్రమం తప్పకుండా శుభ్రంగా ఉంచేలా చూడాలని మిషన్ భగీరథ సిబ్బందికి సూచించారు. సింగోటం ట్యాంకు నుంచి కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని నీటి ట్యాంకులకు తాగునీరు సరఫరా అవుతుందని, ఆయా ట్యాంకులను కూడా శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. కౌన్సిలర్ రహీంపాషా, సిబ్బంది రాము, నాగి, శేఖర్, జావెద్, గోపాల్ తదితరులు ఉన్నారు.

స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ప్రేమ్‌కుమార్, మధుగౌడ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రూ.8 వేల కోట్ల ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని వాటిని చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రస్తుత విద్యాసంవత్సరంలో విద్యార్థులకు సకాలంలో ఫీజురీయింబర్స్ మెంట్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుడి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరిక

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని ఉయ్యాలవాడలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాజన్న తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం చేర్పించారు. గ్రామస్తులు, యువకులు ఉపాధ్యాయుడిని శాలువాలతో సన్మానించారు. ప్రభుత్వ ఉద్యోగులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అప్పుడే బడులు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.

నేరాల నియంత్రణపై దృష్టి

చారకొండ: నేరాలు నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించినట్లు కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు తదితర వాటిపై ఆరా తీశారు. పెండింగ్ కేసులను పరిశీలించారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎస్‌ఐ మహేందర్, ఏఎస్‌ఐ, ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

నాగర్‌కర్నూల్(తాడూరు): మండలంలోని అల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబర్చినవారికి శుక్రవారం హెచ్‌ఎం కట్ట శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. బహుమతుల కోసం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ గడ్డం మధు రూ.10 వేలు సమకూర్చినట్లు హెచ్‌ఎం తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ కరుణాకర్, మాజీ విండో చైర్మన్ వెంకటరాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి వినోద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల వాయిస్ పత్రిక ఆవిష్కరణ



మాస పత్రికను ఆవిష్కరిస్తున్న ఎస్పీ వైభవ్ గైక్వాడ్

నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం ఆధ్వర్యంలో వెలువడుతున్న వికలాంగుల వాయిస్ మాస పత్రికను ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ఆవిష్కరించారు. వికలాంగులకు పోలీస్ శాఖ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హామీని ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పుల్జాల బాలీశ్వర్, నాయకులు ఆనంద్, కుర్మయ్య, లింగంగౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.